
# టూలెట్

- వేలూరి సుధా కౌండిన్య

ఇంటి ముందు పెద్ద పెద్ద అక్షరాలతో నేమ్ బోర్డు వ్రేలాడుతోంది, 'పండూరి దంతరినాథ్ వాస్తు విద్వాన్' - గ్రహ శాంతిలు, ముహూర్తములు చూడ బడను పెద్ద పెద్ద అక్షరాలు కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నాయి గేటు తీసుకొని లోపలికెళ్ళాను. అప్పటికే పది పదిహేను మంది వరండాలో కూర్చొని వున్నారు. ఇరువై రెండేళ్ళ అమ్మాయి నూట యాభైరూపాయులు తీసుకొని ఓ టోకెన్ ఇచ్చింది. నా నెంబరు పదహారు. మా కుర్చీల ఎదురుగా పెద్దటేబుల్ దానిమీద వాస్తుకు సంబందించిన పుస్తకాలు నిత్యపూజా విధానం - ఇలా ఒకటి రెండు వాస్తుకు సంబంధించిన వారపత్రికలు పడేసి ఉన్నాయి, కాలక్షేపంకోసం - ఓ పుస్తకం చేతిలోకి తీసుకున్నా. అందులో వాస్తుకు సంబంధించిన ప్రశ్నలకు, పండూరి దంతరినాద్ గారి సమధానాలు చదువుతున్నా.

నిజానికి నాకు వాస్తు మీద, జాతకాల మీద నమ్మకంలేదు. రెండునెలల క్రితం, చవకగా వస్తోందని తెనాలి రోడ్డులో ఓ స్థలం తీసుకున్నా. కాకతాళీయమో ఏమోకాని, చిన్న చిన్న చికాకులు విసిగించివేస్తున్నాయి. స్థలంగురించి పూర్తివివరాలు సేకరించక పోవడం వల్ల స్నేహితుడని నమ్మి, డబ్బులు ఇస్తే-వేరే వాళ్ళకు అమ్మిందే, మళ్ళీనాకు అంటగట్టాడు. పోలీసులతో పనికాక పోవటంతో, నాతో చదువుకున్న రౌడీషీటర్‌తో చెపితే, సాయంత్రానికల్లా, మరొకటి, రిజిష్టేషన్ చేసి



అప్పగించాడు. మా అత్తగారు కోనసీమలో ఉంటారు. దుర్గగుళ్లో మెట్లపూజ ఉందని, మా ఆవిడ మొక్కుకుంది. పాపం, కూతురుకదా! అని, ఓ బస్తాడు కొబ్బరి కాయలు పంపారు. పూజ మొదలు పెట్టా వోలేదో, దాదావు అన్నికాయలు కుళ్ళిపోయాయి, నా శ్రీమతి ఒకటే నస, మీ నాన్న పీనాసికదా! కోసి చాలాకాలమైంది అందుకే కుళ్ళిపోయాయని చెప్పపోయా, అవేం పట్టించు కోకుండా, దండకం మొదలుపెట్టింది. మీరు ఎప్పుడూ ఇంతే, స్థలం, కొన్నప్పటినుంచే మనకీ అపశకునాలు, ఏమైనా సరే మీరు మాత్రం 'దంతూరి' గార్ని, కలవాల్సిందే, అంటూ. మొండి పట్టు కూర్చుంది. ఈ వారం ఈ వారం అంటూ రెండు మూడు వారాలుగడిపేశారు. పక్క మీదనుంచే, ఇంట్లో గిన్నెలన్నీ, క్రిందపడటం మొదలు పెట్టాయి, పాపం, మా బుడ్డాడుకి, పాలు తాగలేదని వీపు మీద 'తాషామరబ్బా' వోగిందనుకుంటూ, ఇల్లు ఎగిరేటట్లు ఆరున్నొక్కరాగం మొదలు పెట్టాడు, నాలుగేళ్ళ లేని మాచంటి ముండ, బిక్కచచ్చిపోయి, గదిలో మూలగా కూర్చోని, అటు, ఇటూ చూసుకుంటూ మెల్లగా పాలు తాగుతోంది. పరిస్థితి పూర్తిగా అర్థంఐంది. శాంతి చర్చలు ఏమాత్రం ఫలిం చేటట్లు లేవు, నవ్వుమొఖం ఎరగని 'హోమ్‌మినిస్టర్ జానా రెడ్డిలా ఉంది మా ఆవిడ, గుట్టుచప్పుడు కాకుండా లేచి పెరట్లోకివెళ్ళాను. మొఖం కడుక్కొని, వనిలో వనిగా స్నానంచేసి గదిలోకి వచ్చాను. అప్పటికే, పెట్టిచాలాసేపు ఐందనుకుంటా కాఫీ ఈగలు దాంట్లో స్నానం చేస్తున్నాయి. కాఫీ, కప్పుక్రింద, మాస్థలం తాలుకు కాగితాలు, బట్టలు వేసుకొని, కాగితాలు చేతిలో పట్టుకొని బయట పడ్డాను, గేటులోంచిబయటకు వెళుతూ, వెనక్కు చూశా, మా బుడ్డాడు వాళ్ళ అమ్మవీపుమీద వాలి, మెడలో చేతులువేసి ఊగుతున్నాడు, మా పిల్లను తెగముద్దు చేస్తోంది. మా ఆవిడ ఔరా... అనుకుంటూ, 'పందూరి' గారి ఇంటి దారి పట్టాను.

ఒక రొకరే, తరిగిపోతున్నారు. తమ వంతు రానివాళ్ళు అసహనంగా అటూ ఇటు తిరుగు తున్నారు. ఒకళ్ళిద్దరు కుర్చీలో వెనక్కివాలి కునుకు తీస్తున్నారు.

హమ్మయ్యా - నా వంతు వచ్చిందను కుంటూ ఆయన గదిలోకి అడుగుపెట్టాను, గది, పూర్తిగా, శీతలీకరించ బడింది. మొఖాన పెద్ద బొట్టుతో, ఓ 65 ఏళ్ళ వ్యక్తి కూర్చొని ఉన్నాడు. పెద్దవాడు కదా అని నమస్కారం పెట్టాను. ప్రతి నమస్కారం పెట్టక పోవటం గమనించాను. చెప్పండి. ఏమిటి మీ సమస్య అన్నాడు. మా ఉళ్ళో ప్రశాంతత లేదు - ఇంటి కాగితాలు, దాని తాలుకు బ్లూప్రింట్, లింక్ డాక్యుమెంట్స్ ఆయన టేబుల్ మీద పెట్టాను. స్థలం పూర్తిగా చూడకుండానే, మీ స్థలంలో చాలా దోషం ఉంది. వీధి పోటు చాలా ఎక్కువగా వుంది. యజమానికి కలిసిరాదు. ద్వితీయ మారకం ఉంది అన్నట్లు మీ స్థలానికి ముందు నీటి పంపుకాని, నుయ్యికాని ఉందా అని అడిగాడు, ఉందనన్నాను, గత సంవత్సరమే, కార్పోరేషన్ వాళ్ళు కోటిరూపాయల వ్యయంతో నీళ్ళట్యాంకు కట్టించారు. అదేవిషయం చెప్పాను.

అదండి విషయం మీరు వాటర్ ట్యాంక్ అన్నా వగల గొట్టాలి లేదా! మీరు స్థలం అన్నా మార్చాలి అన్నాడు.

**యం.యస్. సుబ్బులక్ష్మి**

16-9-1916 ప్రముఖ సంగీత విద్వాంసురాలు యం.యస్. సుబ్బులక్ష్మి మధురైలో జన్మించారు. సంగీతంలో తొలి గురువైన తల్లి షణ్ముఖవడివు వైణిక విద్వాంసురాలు. సుబ్బులక్ష్మి 17వ ఏటనే తొలికచేరీ నిర్వహించింది. ఈమె గానం విన్న నెహ్రూ "నేను మామూలు ప్రధాన మంత్రిని, ఈమె సంగీత సామ్రాజ్యానికి మహారాజ్ఞి" అని ప్రస్తుతించారు. ఏడు యూనివర్సిటీలు గౌరవ డాక్టరేట్‌లు బహూకరించాయి.

వెంటనే నాకు కళ్ళు బైర్లు కమ్మినయ్ మరేం మార్గంలేదా... అన్నాను. బేలగా, లేకేం, వెయ్యమందికి అన్నదానం, గోదానం, సువర్ణదానం చెయ్యాలన్నాడు సిద్ధాంతి. మనస్సులో అనిపించింది. నా వొళ్ళు ఇల్లు గుల్లచెయ్యాలి అని. సరేనండి మళ్ళీ వచ్చి కలుస్తా అంటూ టేబుల్ మీద ఉన్న కాగితాల్ని తీసుకొని బయటపడ్డాను. సిద్ధాంతి గారు చెప్పినవన్నీ మా ఆవిడకు చెపితే నమ్మే పరిస్థితులలో లేదు. కావాలని నేనేదో, చేసానని అనుకుంటుంది. ఎలారా భగవంతుడా అనుకుంటూ ఇంటిదారి పట్టాను. ఆయన ఊళ్ళోలేరు, రెండు మూడు వారాలదాకా రారు. అన్న సమాధానం సిద్ధం చేసుకుంటూ.

★★★

రెండు మూడు వారాలు గడిచింది, చర్చలకోసం హైదరాబాద్‌లో నక్సల్స్ విడిదిచేసి వెళ్ళిన అతిధి గృహంలా ఉంది ఇల్లు. అమ్మానాన్నకు కాఫీ - కావాలంట అని పిల్లాడు అంటే నా చేతులేంఖాళీ లేవు అని పిల్ల అంటుంది. పిల్లాడు కాస్త అన్నం పెట్టు అంటే పక్కనే ఉంది పెట్టుకో అంటుంది. మా పాప.

★★★

ఇంటికోసం ఆఫీస్‌లో లోన్‌కు అప్లైచేశా, నాలుగైదు చేతులు తడిశాక, నాలుగు లక్షలు శాక్షన్ ఐంది. ఉడా అప్రూవల్ అని, కార్పొరేషన్ శాంక్షన్ అని రెండు జతల చెప్పులు మారాక మా మామగారు మా ఇంటి తాలూకు ప్లాన్‌ను తనకు తెలిసిన సిద్ధాంతికి చూపించారు. అప్పటికే నలుగురైదుగురు సూచనల మేరకు పలుమార్పులు చోటు చేసుకుంది. ఎలాగైతేనేం-ఇల్లు పూర్తి అయింది, నాకోసం కట్టుకున్న సమాధిలా వుంది, గేటుపక్కగాబావి, దానిపక్కే బోరింగ్, వంటిల్లు ఎదురుగా స్నానాల దొడ్డి- ప్రక్కనే బాత్‌రూం, పడకగదిలో ఓపక్కగా వంట చేసుకోనే ప్లాట్ ఫాం. దానికి ఎదురుగా బెడ్, ఇంటికి నడిమధ్యలో చెత్తకుండి, పడమరగదిలో దేవుడిగది - దానికి ఎదురుగా స్టోరూం. దేవుడి పక్కనే చెప్పుల స్టాండు - ఇది నా ఇంటి పరిస్థితి. పాపం, అందరి సిద్ధాంతుల మాటలకు న్యాయం చెయ్యాలని మా ఆవిడ కట్టించిన ఇల్లు అద్దెకు సిద్ధంగా వుంది. ★



## సభలు- సమావేశాలు

ఆగస్టు 12,2005న సుల్తాన్ బజార్‌లోని శ్రీ కృష్ణ దేవరాయ భాషా నిలయంలో "లేఖిని" సాహితి సాంస్కృతిక సంస్థ, కృష్ణ దేవరాయ భాషా నిలయం సంయుక్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపాయి. ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, మాజీ మంత్రి ఎం.ఎస్ రాజలింగం గారిని, సీనియర్ అడ్వకేట్, స్వాతంత్ర సమర యోధులు శ్రీ అరుదవల్లి శివరామశాస్త్రి గారిని ముఖ్య అతిధి ఆచార్య సి.నారాయణరెడ్డి గారు దుశ్శాలువ, నూతన వస్త్రాలతో ఘనంగా సత్క రించి, జ్ఞాపికను అందజేశారు. కీ.శే. అత్తలూరి అనసూయ స్మారక పురస్కారం శ్రీమతి డి.లక్ష్మిచిత్ర లేఖకు అందజేశారు. ప్రముఖ రచయిత్రులు శ్రీమతి యద్దనపూడి సులో చనారాణి, శ్రీమతి తమరిశ జానకి పాల్గొన్న ఈ సభకు శ్రీ పోతకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు.